విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 12 జనవరి 2025 8 పేజీలు

- అధికారుల ఆదేశాలు అమలయ్యేనా...?
- ఎక్కడికక్కడ బరులు
- అధికారుల ప్రకటనలో గాంభీర్యత... అమలులో శూన్యత...
- అమలు కాని ఆదేశాలతో అధికారులే పందాలకు ప్రచారం కల్పిస్తున్న వైనం...

బరులు సిద్ధం!

విశాలాంధ్ర-కృత్తివెన్ను : సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగ కోడిపందాలు పండుగగా మారిపోయిన పరిస్థితిలో అధికారుల ఆదేశాలు అమలు జరుగుతాయో లేదో చూడాలి. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు జిల్లా పోలీసు అధికారులు కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రచారం చేయడం పరిపాటే. అనంతరం పండుగ మూడు రోజులు ఉన్నతాధికారులు ఫోన్లు మూగబోవడం పందాల రాయుళ్ల జూలు విదిల్చి ఎక్కడెక్కడ బరులు ఏర్పాటు చేసుకొని కోడిపందాలు, జూదం విచ్చలవిడిగా నిర్వహించడం సర్వసాధారణం అయిపోయింది. ఈ పరిస్థితుల్లో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ కోడిపందాలు నిర్వహిస్తే కడియం చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరికలు అమలు పై సాంప్రదాయవాదులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కోడి పందేలు, జూదాలు కారణంగా బలైపోతున్న సామాన్య బాధిత కుటుంబాల మహిళలు మాత్రం ఈసారైనా జూదానికి అడ్డుకట్టబడితే తమ కుటుంబాలు బాగుపడతాయని ఆశాభావంతో ఉన్నారు. పండుగ ముసుగులో విచ్చలవిడిగా -మిగతా 2 లో ...

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు

-వామనమూర్తి డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి కోరారు. గుంటూరు నగర ఆటో యూనియన్ 8వ మహాసభ మల్లయ్యలింగం భవన్‌లో నగర అధ్యక్షుడు కూరాకుల రాంప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వామనమూర్తి మాట్లాడుతూ, ఎన్నికల హామీ ప్రకారం బ్యాడ్జీతో సంబంధం లేకుండా ప్రతి ఆటో కార్మికునికి ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం చేయాలన్నారు. జీఓ 21, 31 రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, సొంత ఆటో కొనుగోలుకు పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆటోలకు పార్కింగ్ స్థలాలను కేటాయించాలని, ఆటో కార్మికులకు -మిగతా 2 లో ...

గాడినపడ్డ వ్యవస్థలు

ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్

విశాలాంధ్ర-కంచికచర్ల: గాడి తప్పి వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆక్సిజన్ గాడిలో నిలబెట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామంలో గోకులం షెడ్లను ప్రారంభించేందుకు వచ్చిన ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగరాల సౌమ్య కలెక్టర్ లక్ష్మీ షాలతో కలిసి శనివారం -మిగతా 2 లో ...

కళాసంస్థలు, కళాకారులకు అవకాశం : గోపాలకృష్ణ 4 లో..

ఫిబ్రవరి 6 నుంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు 3 లో..

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం 3 లో..

చట్ట సభల్లో వడ్డెరలకు ప్రాధాన్యత ఇవ్వాలి 7 లో..

మిని గోకులాలతో

రైతులకు ఆర్థిక భరోసా

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం, అత్తోట గ్రామంలో నూతనంగా మినీ గోకులం షెడ్లను శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయంలో గ్రామాల్లో -మిగతా 2 లో ...

రూ.2 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిలో

అధునాతన వైద్య పరికరాలు

మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ. 2కోట్ల విలువైన అదునాతన అల్ట్రా సౌండ్, సిఆర్ఎం అంత్రోస్కోపిక్ యూనిట్లను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదునాతన వైద్యపరికరాలను సమకూరుస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు

పక్కా ఇల్లు నిర్మించి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. వారి పిల్లలకు ఎల్‌కెజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. నగరంలో సుమారు 20 వేల ఆటోలు నడుస్తున్నాయని, ఆర్టీఓ అధికారులు ఇష్టానుసారంగా ఈ-చలానా పేరుతో దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జంగాల అజయ్ కుమార్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య యూని యన్ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఆటోలో లగేజ్... విలువైన వస్తువులు మరిచిపోతే వాటిని పోలీసులకు చేరేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 50 వేల మంది ఆటోలు నడుపుకుంటూ కుటుంబా లను పోషించుకుంటున్నారని అన్నారు. అంతకుముందు యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మంగా శ్రీనివాసరావు నాయకులను వేదికపైకి ఆహ్వానిం చారు. నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య పాల్గొన్నారు.

గాడినపడ్డ వ్యవస్థలు

ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పని చేస్తున్నామన్నారు. జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమం - గోకులం షెడ్లు ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీషా, కూటమి నేతలు, అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ, చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తించుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనంద జ్యోష్ణ,మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, మాగంటి అబ్బాయి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిని గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా

గుంతలు పూడ్చే పనులుకూడా నిర్వహించలేని ఉండేదని, డిప్యూటీ సిఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. తెనాలి నియోజవర్గ గ్రామాలలో రహదారుల నిర్మాణం కోసం మరో 25 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందన్నారు. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 170 సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయగా 60% రోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఈ పథకం పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు వంటి షెడ్ల నిర్మాణానికి వర్తిస్తుందని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలు

రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. వైద్య పరికరాల పనితీరును పరిశీలించి వైద్య అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కొల్లు ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రికి స్ట్రెచర్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజల సౌకర్యార్థం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి దాదాపు రూ.2 కోట్ల విలువైన అధునాతన వైద్యపరికరాల యంత్రాలను మంజూరు చేసినందుకు ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భానుమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన్, రేడియోలజిస్ట్ డాక్టర్ వినీల్, ఆర్థోపెడిషియన్లు డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ హరీష్, వైద్యులు మాధురి, కళ్యాణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్నాటి వీరుల గుడిని సందర్శించిన భగత్‌సింగ్, జూపూడి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్యలు కారంపూడి గ్రామంలోని పల్నాటి వీరుల గుడిని శనివారం సందర్శించారు. 1172వ సంవత్సరంలో జరిగిన కారంపూడి యుద్ధంలో బ్రహ్మనాయుడు, మలిదేవరాజు, నలగామరాజు సైన్యాల మధ్య జరిగిన భీకర పోరాటం నాలుగు కిలోమీటర్ల పొడవునా యుద్ధం జరిగింది. దీనిని మహాభారత మినీ మహాభారతంగా పోలుస్తూ ఉంటారు. ఆనాడు సమాజంలో అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనం ఎక్కువగా ఉన్నప్పుడు బ్రహ్మనాయుడు మాల కన్నమనీయుడు నడిఆడిన ప్రాంతంలో మానవులంతా సమానమేనన్నారు. 2001లో రజకులకు రాజ్యాధికారం సాధించిన రోజే సమస్యల పరిష్కారం అవుతాయని, కారంపూడి గుడికి వాచ్‌మెన్‌గా రజకులు ఉండేవాళ్ళన్న విషయాన్ని వారు గుర్తు చేసుకున్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : కోడి పందాలు, జూదం నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు చేపడతామని మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత కోడి పందాలు, జూదం, నిషేధిత ఆటలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై వెంకట్ హెచ్చరించారు. సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. మండల పరిధిలో ఎక్కడ కోడిపందాలు జరిగిన తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: కోడి పందాలు, జూదం నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు చేపడతామని రొంపిచర్ల ఎస్సై అశోక్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత కోడి పందాలు, జూదం, నిషేధిత ఆటలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మానుష ప్రదేశాలలో నిషేధిత ఆటలు నిర్వహించకుండా ప్రత్యేక డ్రోన్స్‌తో నిఘ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై అశోక్ హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడ కోడిపందాలు జరిగిన తమకు సమాచారం అందించవలసిందిగా ప్రజలను ఎస్ఐ అశోక్ కోరారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు : సీఐ

విశాలాంధ్ర-పెదకాకాని: కోడి పందాలు, జూదం నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు చేపడతామని పెద్ద కాకాని సీఐ నారాయణ స్వామి హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. మద్యం సేవించి అల్లరి సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ హెచ్చరించారు.

వడ్డే ఓబన్న పోరాట పటిమ ఆదర్శం : ఎమ్మెల్యే అరవింద బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: భారత స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ప్రతిభను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. వడ్డే ఓబన్న జయంతి ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట తాసిల్దార్ వేణుగోపాలరావు, బీసీ వెల్ఫేర్ అధికారులు, వడ్డెర సంఘ నాయకులు వల్లెపు నాగేశ్వరావు, దేవల వెంకటేశ్వర్లు, కుంచాల వెంకట్రావు, వేముల పాండు, బత్తుల వెంకటేష్, కుంచాల కోటేశ్వరరావు, వల్లెపు లక్ష్మయ్య, దేవల స్వామి, చలం మాస్టారు, బిఎస్ఎన్ఎల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీతిమంతుల జ్ఞాపకం ఆశీర్వాదకరం-ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నీతిమంతులను జ్ఞాపకం చేసుకోవడం ఆశీర్వాదకరమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. రత్నపురి కాలనీలో జరిగిన సాక్షి శేషులు, యేసుక్రీస్తు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జెనిపల్లి డేవిడ్ మొదటి జ్ఞాపకార్థ కూడికకు ఆయన హాజరై ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దైవ జనులు పాస్టర్ జెజివన్ ఆరోన్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ రెవరెండ్ డాక్టర్ జెనిపల్లి డేవిడ్ తన జీవిత కాలమంతా సన్మార్గంలో పయనించిన సచ్ఛీలురని తెలిపారు. కరుణామయుడైన క్రీస్తు శాంతి సందేశాన్ని ప్రజలందరి దరి జేర్చడంలోనే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దూపాటి వంశీ, వైసీపీ నేతలు నూనె ఉమా మహేశ్వరరెడ్డి, గోళ్ళ శివ శంకర్ యాదవ్, ఆలా కిరణ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రహరీ తొలగింపులో వివాదం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడు గ్రామంలో ఆర్‌సీఎంకు చెందిన ఫాతిమా మాత దేవాలయానికి సంబంధించి ఏడేళ్ళ నుంచి వివాదంలో నడుస్తున్న ప్రహరీ గోడను శనివారం మండల పరిషత్ మరియు రెవిన్యూ అధికారులైన తహశీల్దార్ ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుల సమక్షంలో పోలీసులు సహకారంతో కోర్టు కేసులో ఉన్న చర్చి గోడను తొలగించారు. అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో సర్వే నెం-514లో గ్రామ కంఠకంలో ఉన్న స్థలాన్ని చర్చి ప్రక్కనే ఉన్న రామాంజనేయ స్వామి దేవాలయానికి కొంత స్థలం, అదేవిధంగా ముస్లీం బరియల్ గ్రౌండ్ కోసం కొంత స్థలం కేటాయించి ప్రక్కనే ఉన్న ఆర్సీయం ఫాతిమా మాత దేవాలయానికి కొంత స్థలం 1903వ సంవత్సరంలో కేటాయించారు. చర్చి ప్రహరీ గోడ విషయం గ్రామంలో గత కొంత కాలంగా వివాదంలో ఉంది. ప్రహరీ గోడ పంచాయతీ రోడ్ మార్గంలో ఉందని వచ్చిన ఫిర్యాదుతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుళ్ళూరు డియస్పీ మురళీకృష్ణ సూచనలతో ఫిరంగిపురం సి.ఐ రవీంద్రబాబుతో సహ ఆరుగురు సిఐలు, 8మంది యస్ఐలు, 150మందికి పైగా భారీ పోలీసు బందోబస్తుతో చర్చి వద్ద గోడను తొలగించామని అధికారులు తెలిపారు.

స్థానికుల ఆందోళన

బడుగు బలహీన వర్గాలమైన తమకు ఫాతిమాత చర్చికి చెందిన గోడను అగ్ర కులాల నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అన్యాయంగా ప్రహరీ గోడను తొలగించారని బోరుమని విలపించారు. నాయకులు అధికారులు అగ్ర కులాల నాయకులకు కొమ్ముకాచి పోలీసులతో భయాబ్రాంతులకు గురి చేసి పెద్ద ఎత్తున పోలీసులతో తాము ను నిర్బంధించి జెసిబితో గోడను తొలగించారని వాపోయారు. గత ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన ఎంపి పెమ్మసాని చంద్రశేఖరరావును తమ వైపుకు రాకుండా అడ్డుకున్నామని నేడు అధికారంలోకి వచ్చిన ఎంపి అగ్ర కులాల నాయకులకు అండగా నిలిచి ఈ రోజు మా చర్చి ప్రహరీ గోడను అన్యాయంగా తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగే వరకు ఊరుకోనేది లేదని ఈ రోడ్‌పై ఎవరూ రానియ్యకుండా అడ్డుకుంటామని ఆగ్రహావేశాలతో కారాలు, మిరియాలు నూరారు. ఈ వివాదం ఇంతటితో సర్దుకుంటుందా లేదా అని అధికారులు, పోలీసులు ఆలోచనలో పడ్డారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-మాచర్ల: శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ ట్రస్ట్ సహకారంతో ఎస్టీయూ రూపొందించిన స్టడీ మెటీరియల్ ను మండలంలోని కొప్పునూరు, జమ్మలమడక గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వదో తరగతి విద్యార్థులకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కర్నూరపు మురళీకృష్ణ శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ సంస్థ పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగా ఎస్టీయూ వారిచే రూపొందించబడిన మెటీరియల్ అందించుటకు మా సంస్థ సహకారం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా 10వ తరగతి పరీక్షల్లో మాచర్ల మండలంలో మొదటి ర్యాంక్ వచ్చిన విద్యార్థికి రూ.10,116లు, 2వ ర్యాంక్ వచ్చిన విద్యార్థికి రూ.7116లు, 3వ ర్యాంక్ వచ్చిన విద్యార్థికి రూ.5,116లను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి స్కాలర్షిప్ కూడా అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జే గంగాధర్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించబడిందని తెలియజేశారు. ఈ సందర్భంగా 80 మంది విద్యార్థులకు మెటీరియల్ అందించినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ మాచర్ల ఏరియా కార్యదర్శి తాటి రాజశేఖర్, అబ్దుల్ జబ్బార్, మారుతీరావు, సిలార్, ఐ.వి నాగమణి, కాకర్ల రామ్మోహన్ రావు, వై.నరసింహారావు, ఆచారి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 6 నుంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొటుపల్లి చిన్నబాబు, కె.మల్లికార్జున్ కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కారని, నిరుద్యోగులకు తీవ్ర మోసం చేశారని అన్నారు. దేశంలో 4,28,278 మంది మహిళలపైన, 1,49,404 చిన్నపిల్లల పైన దాడులు, హత్యాచారాలు జరిగిన ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వం వాటిని నిలువరించే పరిస్థితి లేదని అన్నారు. ఉత్తరాంధ్రకు జీవనాధారంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం, కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వత్తాసు పలకడం ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. వెనకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని కోరారు. అనేక అంశాలపై శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటానికి నాంది పలుకుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ బి రాంబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గళాన్ని ఎన్నుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గళాన్ని ఎన్నుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, కొమెర వెంకట్రావు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోటీ చేయనున్న పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సీపీఐ నేతలు బుర్రి, కొమెర, తెలనాకుల మాట్లాడుతూ వివిధ ఉద్యోగ సంఘాల హక్కుల కోసమే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజా సమస్యలపై కూడా ఎమ్మెల్సీలు పోరాడాలని, చట్ట సభల్లో గట్టిగా ప్రశ్నించాలని సూచించారు. యూటీఎఫ్, ఎస్టీయూ, వామపక్షాలు, కాంగ్రెస్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఏపూరి గోపాలరావు, తెలకపల్లి శ్రీనివాసరావు, ఆంజనేయులు, కరాలపాటి జానీ, కోసూరి రవికుమార్, షేక్ ఖాసింపీరా, తగరం ఆనంద్ కుమార్, నాగేంద్ర యేషయ్య, జక్కుల వీరాస్వామి తదితరులు మాట్లాడుతూ ఒకప్పుడు సేవా భావం కలిగిన రాజకీయాలు ఇప్పుడు వ్యాపార రంగానికి కూడా మించిపోయాయన్నారు. వామపక్ష భావజాలానికి బాగా పదును పెట్టి అందరూ కలిసి కట్టుగా మైత్రీ బంధంతో పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించు కుందామని పేర్కొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-రెంటచింతల: కూటమి ప్రభుత్వం హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3సెంట్లు స్థలాలు ఇవ్వాలన్నారు. జగన్ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఏమాత్రం సరిపోలేద న్నారు. పెరిగిన ధరల దృష్ట్యా పేదల గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని విమర్శించారు. సీపీఐ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ బ్రహ్మయ్య కు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కేతావత్ రంగానాయకులు, రెంటచింతల శాఖ సెక్రటరీ మామిళ్ళ

నేడు ఉపకార వేతనాల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉపకార వేతనాలు అందజేయనున్నట్టు సొసైటీ చైర్మన్ డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జేకేసీ కళాశాల రోడ్డులోని కేవీఎపీ స్కూల్ ఆడిటోరియంలో ఉపకార వేతనాల అందజేత కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 300 మంది విద్యార్థులకు సుమారు రూ.50 లక్షలు బ్యాంకు చెక్కుల రూపంలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎన్ఆర్ఐ బొప్పన ద్వారకాప్రసాద్, టీటీడీ బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు హాజరవుతున్నట్టు తెలిపారు.

పల్నాడు జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక పల్నాడు జూనియర్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి, చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ శివ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకు న్నాయి. వేడుకలకు కళాశాల డైరెక్టర్లు మర్రి వెంకటనారాయణ, ఇరువంటి ఆంజనేయ శాస్త్రి, మస్తాన్ వలి, ఉపాధ్యాయులు రాధ, రబ్బానీ,కాశి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ హార్ట్స్ హరిత బాలకుటీర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర, తెనాలి : శనివారం లిటిల్ హార్ట్స్ హరిత బాలకుటీర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ముత్యాల ముగ్గులు, రతనాల రంగవల్లులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టారు. ఆ తరువాత చిన్నారుల తలలపై భోగిపండ్లు పోసి ఆశీస్సులు అందించారు. గంగిరెద్దులు, ఎడ్లబండి, పూజారి వేషధారణలో విద్యార్థులు మంత్రాలు చదవడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఇలా గ్రామీణ సంక్రాంతి శోభను కళ్ళకు కట్టినట్లు చూపించగా వాటిని తిలకించి పెద్దలు ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్ పి.అనంత్ మాట్లాడుతూ మారుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను బాల్యం నుండి నేర్పించవలసిన అవసరం ఉందన్నారు. మానవ సేవయే మాధవసేవ అనే విషయాన్ని పిల్లలకు తెలియజేప్పాలి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శివపార్వతి, బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కళ్యాణి, శ్రీకళ, సాహితి, పద్మజ, అనూష, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా: డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్‌కాలనీ, విజయవాడ-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కిందే పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీ సతీష్ కుమార్ మాగంటి తండ్రి కృష్ణ ....రుణగ్రహీత, 2. శ్రీమతి కల్యాణి మాగంటి... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డోర్ నం:61-7/1-3/1, 1వ అంతస్తు, గాజుల వారి వీధి, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. రుణఖాతా సంఖ్య: AP-VWD-VJDA-A000000511	05.12.2024	06/01/2025 &తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.19,63,528/- (పంతొమ్మిది లక్షల అరవైమూడు వేల ఐదువందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - గుంటూరు జిల్లా, పెదకాకాని ఎస్ఆర్ఓ, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం, నంబూరు గ్రామ పంచాయతీ ఏరియా, డి.నం.448లో ఉన్నది, అసెస్‌మెంట్ నం.1839, డోర్ నం.7-36-1 ఆధారంగా ఉన్న 323 చదరపు గజాల విస్తీర్ణం నుండి 130 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: సర్కార్ బజార్-23 అ॥లు, దక్షిణం: వాస వెంకటేశ్వరరావు స్థలం-51 అ॥లు, పడమర: సర్కార్ బజార్-23 అ॥లు, ఉత్తరం: వాస వెంకటేశ్వరరావు స్థలం-51 అ॥లు. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులతో ఆర్‌సిసి డాబా ఇంటితో 130 చదరపు గజాల స్థలం.		
2	1. శ్రీ శేషు కుమారి గంగారపు... రుణగ్రహీత, 2. శ్రీ గంగారపు పుల్లారావు... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డోర్ నం:2-96, రామిరెడ్డిపల్లి, నందిగామ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521185. రుణఖాతా సంఖ్య: AP-VWD-BENZ-A000000513&AP/VWD/BENZ/A000000616	05.12.2024	06-01-2025 & తేదీ :04/01/2025 నాటికి వడ్డీతో రూ.4,90,506/- (నాలుగు లక్షల తొంభైవేల ఐదువందల ఆరు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - కృష్ణాజిల్లా, ఎ.పి.-521185, నందిగామ మండలం, రామిరెడ్డి పల్లి గ్రామం, డోర్ నం.2-96, అసెస్‌మెంట్ నం.466, సర్వే నం.74/1, 192 చదరపు గజాల్లోని ఆర్‌సిసి భవనం మొత్తంగా. హద్దులు: తూర్పు: గంగారపు కోటేశ్వరరావు ఆస్తి-27 "9", పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: సూతలపాటి జానకమ్మ ఆస్తి-62 అ॥లు, దక్షిణం: గంగారపు కోటేశ్వరరావు ఆస్తి-62 అ॥లు.		
3	1. శ్రీ శ్రీనివాసరావు కుప్పాల... రుణగ్రహీత, 2. శ్రీమతి జానకిదేవి కుప్పాల ... రుణగ్రహీత, 3. శ్రీ సాంబశివరావు కుప్పాల,... సహ-రుణగ్రహీత, 4. శ్రీమతి జానకీదేవి కుప్పాల,...సహ-రుణగ్రహీత ఆర్/ఓ డోర్ నం: 1-13/1, కోంద్రుపాడు, చిలకలూరిపేట మండలం, ఆంధ్రప్రదేశ్-522611. రుణఖాతా సంఖ్య: AP-VWD-VJDA-A000000526	05.12.2024	06-01-2025 & తేదీ :20-12-2024 నాటికి వడ్డీతో రూ.9,73,123/-(తొమ్మిది లక్షల డెబ్బైమూడువేల నూట ఇరవైమూడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: ఆస్తి షెడ్యూలు: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట ఎస్ఆర్ఓ, చిలకలూరిపేట, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, కొంద్రావుపాడు శివారు, పురుషోత్తపట్నం గ్రామం, పాత అసెస్‌మెంట్ నం.1020006059, కొత్త అసెస్‌మెంట్ నం.1020006063, పాత డోర్ నం.1-10, కొత్త డోర్ నం.1-13, డి.నం.470/ఎలో ఉన్న 180.55 చదరపు గ.జాలు లేదా 150.95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో 900 చదరపు అడుగులు గ్రౌండ్, 900 చదరపు అడుగుల మొదటి అంతస్తుతో నిర్మించిన ఆర్‌సిసి భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: మున్సిపల్ రోడ్డు -25 అ॥లు, దక్షిణం: అక్కిశెట్టి యల్లమంద మరియు ఇతరుల ఆస్తి-65అ॥లు, పడమర: మున్సిపల్ రోడ్డు -25 అ॥లు, ఉత్తరం: కుప్పాల ఆంజనేయులు ఆస్తి-65 అ॥లు.		
4	1. శ్రీ భిక్షమయ్య సాతరాల తండ్రి వెంకటేశ్వర్లు ... రుణగ్రహీత, 2. శ్రీమతి సాతరాల జయలక్ష్మి ... సహ-రుణగ్రహీత ఆర్/ఓ. డి.నం.: 3-83, సెంటర్, దొడ్లేరు గ్రామం, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522410. రుణఖాతా సంఖ్య: AP-GNT-GNTR-A000000175	05.12.2024	03-01-2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ. 7,35,349/- (ఏడు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలో ఉంది, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, క్రోసూర్ మండలం, దొడ్లేరు గ్రామ పంచాయతీ ప్రాంతం, దొడ్లేరు గ్రామం, డి.నెం. 221, డోర్ నెం. 3-83, అసిస్టెంట్ నెం. 483. 600 చదరపు అడుగుల డాబా ఇల్లుతో పాటు 132 చదరపు గజాల స్థలం. హద్దులు : తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: సాతరాల నాగరాజు ఇల్లు , పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: సాతర్ల భిక్షమయ్యకు చెందినది స్థలం. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 600 చదరపు అడుగుల ఆర్‌సిసి డాబా ఇంటితో 132 చదరపు గజాల లేదా 110.88 చదరపు మీటర్ల స్థలం రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 85/2023 తేదీ. 10-01-2023 ఎస్ఆర్ఓ క్రోసూర్		
5	1. శ్రీ శ్రీనివాసరావు సోడిశెట్టి ... రుణగ్రహీత, 2. శ్రీమతి మల్లేశ్వరి భర్త శ్రీనివాసరావు... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ. బొడ్డురాయి సెంటర్ దగ్గర, యర్రబాలెం (గ్రామం), క్రోసూరు (మండలం), పల్నాడు జిల్లా, ఏపి-522410. రుణఖాతా సంఖ్య: AP-GNT-GNTR-A000000172	05.12.2024	03-01-2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.6,37,306/- (ఆరు లక్షల ముప్పైఏడు వేల మూడు వందల ఆరు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలో ఉంది, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, క్రోసూర్ మండలం, క్రోసూర్ గ్రామ పంచాయతీ ప్రాంతం, క్రోసూర్ గ్రామం, డి.నెం. 333/2, డోర్ నెం. 16-79, పాత డోర్ నం.8-140, అసెస్‌మెంట్ నెం. 2859, ఆర్‌సిసి డాబా ఇల్లుతో పాటు 113.33 చదరపు గజాల స్థలం. హద్దులు : తూర్పు: యేపూరి చంద్రరావు స్థలం-68'0", దక్షిణం: నీరుకొండ లక్ష్మయ్య ఇల్లు-15'0", పడమర: సోడిశెట్టి కొండలరావు ఇల్లు -68'0", ఉత్తరం: రోడ్డు-15'0". పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 420 చదరపు అడుగుల ఆర్‌సిసి డాబా ఇల్లు, 91 ఏసిసి షెడ్‌తో పాటు 113.33 చదరపు గజాలు లేదా 95.19 చదరపు మీటర్ల స్థలం రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 435/2023 తేదీ. 13-02-2023 ఎస్ఆర్ఓ క్రోసూరు.		
6	1. శ్రీమతి సురేఖ చిలకా... రుణగ్రహీత, 2. శ్రీ దేవదానం చిలకా తండ్రి అబ్రహం... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డోర్‌నం.6-77, శేకూరు గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212, రుణఖాతా సంఖ్య: Ap-GNT-GNTR-A000000203	05.12.2024	03-01-2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.7,67,922/- (ఏడు లక్షల అరవైఏడు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామ పంచాయతీ ఏరియా శేకూరు గ్రామం, డి.నం.407/2, డోర్ నం.10-97, అసెస్‌మెంట్ నం.1013, ఆర్‌సిసి డాబా ఇంటితో 147.3 చదరపు గజాలు లేదా 127 చదరపు మీటర్ల స్థలం. హద్దులు: 9అ॥ల దారి-34', దక్షిణం: పంచాయతీ రోడుకు అనుకుని ఈ ఆస్తిలో వర్షపునీరు ప్రవహించుటకు వదిలేసిన స్థలం-39', పడమర: చిలకా కిషోర్‌బాబు ఆస్తి-34', ఉత్తరం: చొప్పర సుధీర్ ఆస్తి-39'. ఈ సరిహద్దుల పరిధిలో ఆర్‌సిసి డాబాఇంటితో 147.3 చదరపు గజాలు లేదా 127 చదరపు మీటర్ల స్థలం. గిఫ్ట్ డీడ్ నం.1451/2022, తేదీ: 29.11.2022 ఎస్ఆర్ఓ అమృతలూరు.		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 12.01.2025, ప్రదేశము : గుంటూరు — సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కళాసంస్థలు, కళాకారులకు అవకాశం

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వారం... వారం... నాటక వారం... శనివారం... చంద్రన్న వారం కార్యక్రమం చేయటానికి ముఖ్యమంత్రి నిర్ణయించడం కళాసంస్థలకు, కళాకారులకు గొప్ప అవకాశమని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్, ప్రముఖ పౌరాణిక నటులు గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. గుంటూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న 27వ వార్షిక నాటకోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమాలను గుమ్మడి గోపాలకృష్ణ శనివారం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ నాటిక ప్రదర్శనలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పారితోషకాలు ఇప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కృషి చేస్తున్నానన్నారు. గుంటూరు కళాపరిషత్ 27 ఏళ్ళుగా నిరాటంకంగా నడిపిస్తున్న కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు గుంటూరు కళాపరిషత్ ఉపాధ్యక్షులు నాయుడు గోపి మాట్లాడుతూ పరిషత్ నిర్వహణకు దాతల సహకారం మరువలేనిదని అన్నారు. నాటక రంగానికి గుమ్మడి గోపాలకృష్ణ చేస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయనకు రెండవ సారి నాటక అకాడమీ ఛైర్మన్ పదవి ఇచ్చిందన్నారు. ప్రముఖ ఆడిటర్ బొల్లేపల్లి శ్రీనివాసరావు, గుంటూరు కళాపరిషత్ కార్యవర్గ సభ్యులు పోపూరి శివరామకృష్ణ, ఆవుల సుబ్బారావు ప్రసంగించారు. గుంటూరు కళాపరిషత్ కార్యదర్శి గుమ్మడి నాగేశ్వరరావు సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పరిషత్ అధ్యక్షులు పీవీ మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ, గౌరవ సలహాదారులు ఆలోకం పెద్దబ్బయ్య, గుమ్మడి గోపాలకృష్ణను సత్కరించారు. అనంతరం గంగోత్రి పెదకాకాని వారిచే అష్టమ వసువు సాంఘిక పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది.

నేడు 'మట్టిమనిషి' నాటకం ప్రదర్శన:

గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం రాత్రి 7 గంటలకు 'మట్టిమనిషి' నాటకం ప్రదర్శన జరుగుతుంది. ప్రసిద్ధ నవలా రచయిత డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి రచించిన 'మట్టిమనిషి' నవలను ప్రముఖ నాటక రచయిత, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ నాటకంగా రూపొందించారు. భారతీయ నవలా సాహిత్యంలో ఉత్తమ నవలగా గుర్తింపు పొంది 14 భాషలలో అనువాదమై దేశవ్యాపిత గుర్తింపు పొందిన నవల 'మట్టిమనిషి'. మట్టికీ మనిషికీ ఉన్న అనుబంధాన్ని సమగ్రంగా వివరించే ఈ నాటకాన్ని మిత్ర క్రియేషన్స్, హైదరాబాద్ వారు ప్రదర్శిస్తారు. 50 మంది కళాకారులతో కూడిన ఈ నాటకానికి ఎస్ఎం బాషా దర్శకత్వం వహిస్తున్నారు. గుంటూరు కళాపరిషత్ 27వ వార్షిక నాటకోత్సవాల సందర్భంగా ఈ మహానాటక ప్రదర్శన ఏర్పాటైంది.

అమరులకు నివాళులు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక రైల్వేస్టేషన్‌రోడ్‌లోని బిక్కి రాములు, ఖాజామీయ, కమతం బాల వజ్రం, పమ్మి యోగి సుబ్బారెడ్డిల స్థూపానికి శనివారం వారి చిత్రపటాలను ఆవిష్కరించారు. కమతం బాలవజరం, గాజుల కాజా మియా, పమ్మి యోగి సుబ్బారెడ్డిల కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సంఘం నుండి రాష్ట్ర అధ్యక్షురాలు బొప్పూడి అంజమ్మ, భవాని, శోభ, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం నాయకులు హనుమంత రెడ్డి, ప్రముఖ న్యాయవాది లూకా, విద్యావంతుల వేదిక నుండి సిహెచ్ఎల్ఎన్ మూర్తి, జాషువా సమాఖ్య నుండి రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, పీడీఎం వై వెంకటేశ్వరరావు, పీకేఎస్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు అందరూ పోరాడాలి

విశాలాంధ్ర-వినుకొండ : రాజ్యాంగ రక్షణకు అందరు కలిసి కట్టుగా పోరాడి, స్వార్ధ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొనే భారత రాజ్యాంగాన్ని మార్చే యోచనలో దేశ హోంమంత్రి అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవహేళన చేస్తూ మాట్లాడారని వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయపాటి. రామాంజనేయులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యాఖ్యానించారు. మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ది పొందాలనే బీజేపీ స్వార్ధ రాజకీయాలు చేస్తుందని అందుకే ఢిల్లీ కాంగ్రెస్ దీనిపై జై బాపూజీ.. జై భీమ్ ... జై సంవిధాన. కార్యక్రమాన్ని రూపొందించి బిజెపిపై పోరాటం చేస్తుందని అందులో భాగంగానే రాజ్యాంగ రక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, పిడుగు విజయ్, అడపాల శ్రీనివాసరావు, షేక్ నాగూర్‌బాషా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఎం నాయకులు హనుమంతరెడ్డి, వినుకొండ నియోజకవర్గం మాల మహానాడు ఉపాధ్యక్షుడు రాయిని చిన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు గార్లపాటి. రమేష్, బేతం. దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

గీతమ్స్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక సిద్ధార్థ నగర్‌లోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ. రైతులు కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్స్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సుమేధ'లో ముగిసిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధా హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలుతో అలంకరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు వాటిని ఆచరించాలని తెలిపారు.

తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని వీఎస్ఆర్ హైస్కూల్ ప్రిన్సిపల్ వంగా రాజేశ్వరి తెలిపారు. స్థానిక ఏటుకూరు రోడ్డు లోని వీఎస్ఆర్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు మన కట్టుబొట్టు నేర్పించడం ద్వారా మన తెలుగు సంప్రదాయాల పట్ల వారికి ఉన్నతమైన అభిప్రాయాలు ఏర్పడతాయన్నారు. దీనికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులకు భోగిపళ్ళు పోసి భోగి మంటలు వేశారు. అందమైన రంగవల్లుల అలంకరణ ఆహుతులను అలరించింది.

విద్యార్థులు ఆటల్లోనూ రాణించాలి : ఎంపీ

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడ, సంస్కృతిక పోటీల్లో పాల్గొనడం వలన శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని, గెలిచిన వారు గర్వపడరాదని, ఓడిన వారు నిరుత్సాహ పడరాదని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణ పరిధిలోని ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని, అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలనీ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు. వైస్ చైర్మన్ పల్లపోతుల మురళి బాబు మాట్లాడుతూ వివిధ క్రీడాంశాల్లో గానీ, ఆయా సంస్కృతిక పోటీల్లో గాని, తమ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాల్లో బహుమతులు రావడం, వారిని తీర్చి దిద్దిన విద్యార్థుల తల్లిదండ్రులకు టీచర్లకు అభినందన తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ దివి శేష సాయి, వైస్ ప్రిన్సిపల్ ఎండ్లూరి చంద్రబాబు, వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు 'ఏ' సర్టిఫికెట్ ప్రాక్టికల్ టెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ నందు గుంటూరు గ్రూప్ ఎన్‌సీసీలో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన 'ఏ' సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ పరీక్షకు గుంటూరు గ్రూప్ నుండి మొత్తం 30 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కలిపి 800 మంది క్యాడెట్స్ హాజరయ్యారు. రాత పరీక్ష అనంతరం డ్రిల్ కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25 (ఏ) ఆంధ్ర బెటాలియన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కలనల్ దీపక్ కుమార్ శర్మ పాల్గొని పరీక్షా విధానాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితి, 25 ఆంధ్ర బెటాలియన్ స్టాఫ్ పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో పల్లెవించిన సంక్రాంతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మారని తీరు...

- విద్యాశాఖలో కొనసాగుతున్న వివాదాలు
- ఆందోళనకు సమాయత్తమవుతున్న ఉపాధ్యాయసంఘాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట విద్యాశాఖలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఉపాధ్యాయ సంఘాల్లో ఆగ్రహానికి కారణంగా నిలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ వర్గాలపై అధికారుల వేధింపులు జరిగాయని, ఇదే అధికారులు ఈ ప్రభుత్వంలో కొనసాగుతూ, వేధింపుల పర్వం కొనసాగుతోందని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా అధికారుల వ్యవహారశైలి ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విస్సన్న పేట విద్యాశాఖ తీరుపై పలు ఆరోపణలు వస్తున్నా, ఉన్నతాధికా రులు మిన్నకుండటంపై ఆందోళనబాట పట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే పలు ఉపాధ్యాయసంఘాల నాయకులు మండల పరిషత్తు అధికారులను కలిసి, తగిన చర్యలు లేకుంటే ఆందోళన తప్పవన్నారు.

ఆరోపణలు ఉన్నా అవే తప్పులు

మండల విద్యాశాఖలో ఉపాధ్యాయుల నుంచి ప్రధానంగా పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నా, తిరిగి అవే తప్పులు నిరాట కంగా కొనసాగుతున్నాయనేది పలువురు ఉపాధ్యాయులు విమర్శి స్తున్నారు. ఎమ్మీవో-1 ఉపాధ్యాయులకు అసలు అందుబాటులో ఉండరు, సంబంధిత విధులను ఎమ్మీవో-2 నిర్వర్తిస్తు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మీవో కార్యాలయ పనులను ఉపాధ్యాయు లతో చేయించరాదని ప్రభుత్వం సూచనలు జారీ చేయగా, కార్యా లయంలో ఇద్దరు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఆరుగురు సీఆర్పీలు అందుబాటులో ఉన్నప్పటికీ, సర్వీసు రిజిస్టర్ల నమోదు, ఉపాధ్యాయ సెలవులు, జీతభత్యాల బిల్లులు తదితర పనులను మండలానికి చెందిన ఒక ఉపాధ్యాయుడే చూస్తున్నారు. విద్యార్థులకు పంపిణీ చేయగా, మిగిలిపోయిన పాఠ్యపుస్తకాలను ప్రభుత్వానికి తిరిగి పంపాల్సి ఉన్నప్పటికీ, కొన్ని సంవత్సరాలుగా ఇలా పంపని పాఠ్యపుస్తకాలను చిత్తుకాగితాల దుకాణంలో విక్రయించే ప్రయత్నం చేస్తుండగా, మండలపరిషత్తు అధికా రులు గుర్తించారు. ప్రతి ఏటా పుస్తకాలు వెనక్కు పంపాల్సి ఉన్నా, వాటిని ఏళ్ల తరబడి ఎందుకు పంపకుండా, కార్యాలయంలోనే ఉంచారు. ఇలా గత లో ఏమైనా విక్రయాలు జరిగాయా అనే అంశాలపై కనీస విచా రణ, బాధ్యులపై చర్యలు లేకపోవటం పలు అనుమానాలకు తావి స్తోంది. ఎమ్మీవోలకు సంబంధించిన రూట్‌డైరీల పరిశీలన లేకు ండా జీతభత్యాల చెల్లింపు జరుగుతోందనే ఆరోపణ సైతం ఉపాధ్యాయవర్గాల నుంచి వినిపిస్తోంది. ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యల పరిశీలన, పరిష్కారం దిశగా నిర్వహించాల్సిన కోఆర్డినేషన్ సమావేశం నేటి వరకు జరగకపోవటం విశేషం.

కోడి పందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు సాంప్రదాయ పండగైన సంక్రాంతి పండగ ముసుగులో గ్రామాలలో కోడిపందేలు, పేకాట, గుండాటలాంటి జూదక్రీడలు నిర్వ హిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూచిపూడి ఎస్సై ఎం సుబ్ర హ్మణ్యం హెచ్చరించారు. శనివారం మొవ్వ మండలంలోని గ్రామాలలో దీనిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కోడిపందాలకు సిద్ధం చేసిన బరులను ధ్వంసం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు స్థలాలు ఇచ్చిన నిర్వహించవలసిన వ్యక్తులపై బైండవర్ కేసులు పెడతామని హెచ్చరించారు. గతంలో కోడిపందాలు పేకాట క్రీడలలో పాల్గొన్న వారిని ముందస్తు చర్యలో భాగంగా మండల తహసీల్దార్ వద్ద సత్ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేసామని హెచ్చరించారు. సంక్రాంతిని సాంప్రదాయ క్రీడలతో కుటుంబ సభ్యుల సమక్షంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- ఏ కొండూరు : పాడి రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని టీడీపీ ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి అన్నారు. ఏ కొండూరు మండలంలో ఏపీ ఎన్ఆర్జీఎస్ ఆధ్వర్యంలో 35 మినీ గోకులం షెడ్లు మంజూరు అవ్వగా వాటిలో 15 గోకులం షెడ్లు నిర్మాణం పూర్తిచేసుకున్నాయని మండల ఏపీ ఎన్ఆర్జీఎస్ ఏపీవో రామారావు తెలిపారు. శనివారం మండలంలోని కంభంపాడు చీమలపాడు ఏ కొండూరు మాన్సింగ్ తండా గ్రామాల్లో మినీ గోకులం షెడ్లను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి ప్రారంభించారు. గద్దె కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి రైతులకు ఉపయోగపడే విధంగా గోకు లం షెడ్ నిర్మాణం చేపట్టే ఒక్కొక్క పాడి రైతుకు రూ.2.30 వేలు అలానే లబ్ధిదారుల వాటా రూ.23వేలు ఏపీ ఎనర్జీ ఎస్ అందిస్తుందని తెలియజేశారు. అలానే గోకులం షెడ్లు ద్వారా పాడి పశు గణాభివృద్ధి చెందుతుందని పాడి రైతుల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. డీసీ కమిటీ చైర్మన్ కఠారి కోటేశ్వరరావు న్యాయంపల్లి రామకృష్ణ, మాజీ ఎఎంసీ చైర్మెన్ అలవాల రమేష్‌రెడ్డి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, వనపర్ల డేవిడ్ రాజు అధికారుల ఏపీ ఓ రామారావు ఎఫ్ఎలు పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రతిభవంతులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే సదుద్దేశంతో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ శాయన సుశీల రావు ఎంతో అభినందనీయులని మచిలీ పట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టిబాలాజీ అన్నారు. శాయన వీర వీరభద్రయ్య-వీర రాఘవమ్మ సేవా సమితి ద్వారా శనివారం ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్కొ క్క విద్యార్థికి రూ.5 వేలు చొప్పున రూ.10వేలు నగదు ప్రోత్సాహక బహుమతిని లంకి శెట్టి బాలాజీ ఆయన సతీ

మణి వనజ చేతుల మీదుగా కాకినాడలో పాలిటెక్నిక్ చదు వుతున్న దీపిక అలాగే జుజ్జువరం ఉషోదయ కాన్వెంట్‌లో చదువుతున్న శాలినికి అందజేశారు. బాలాజీ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించాలనే తలంపును సుశీలరావు కుటుంబం గతం నుంచి ఆచరిస్తుందన్నారు. చదువు మీద మక్కువతో శాయన సుశీలరావు తండ్రి వీరభద్రయ్య తన పిల్లలను పట్టభద్రులను చేయడంతో పాటు ఇతర పిల్లలకు సాయం చేసే గుణాన్ని ఆనాడే అలవర్చుకున్నారన్నారు. దానిని వారసత్వంగా తీసుకున్న సుశీలరావు అలాగే ఆయన కుమార్తె అమెరికాలో ఉంటున్న శాయన సంధ్య ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు గత కొన్నేళ్ళుగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ విషయంలో అమెరికాలో ఉన్న తన కుమార్తె సాయన సంధ్య అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి సీనియర్ జర్నలిస్ట్ కృష్ణా చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడివాడ నందమూరి తారక రామారావు క్రీడాప్రాంగణం వారు సంక్రాంతి సందర్భంగా సంక్రాంతి సంబరాలను గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాల వారికీ క్రీడాపోటీలు నిర్వహిం చగా, గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి. ఆర్.ఎస్. ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు కబడ్డీలో పలు జట్లతో తల బడి విజేతలుగా నిలిచారు. విజేతలను ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ అభినందించి, ఎన్టీఆర్‌స్టేడియం కమిటీ వారు సాంప్రదాయ పండుగలలో ఇలాంటి విన్నూత్న ఆటల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయ మని కొనియాడారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎన్టీ ఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్, జాయింట్ సెక్రటరీ చేతులమీదుగా విజేతలకు ప్రశంస పత్రం, జ్ఞాపికలను అందించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన ఫిజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, సహాయ ఫిజికల్ డైరెక్టర్ భవదీప్‌లను పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, అభినందించారు.

మానసిక ప్రశాంతతకు శారీరక శ్రమ అవసరం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : శారద విద్యా సంస్థల" స్పోర్ట్స్ డే సందర్భంగా వి.పి.యస్.సిద్ధార్థ పాఠశాల ప్రాంగ ణంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఆటపాటలకు వయసుతో సంబంధం లేదని, మానసిక ప్రశాంతతకు శారీరక శ్రమ అవసరం ఉంటుందని, అప్పుడే మంచి ఆరోగ్యాన్ని పొందుతామని, మానసిక, శారీరక ఉత్తేజాన్ని కలిగించే ఉద్దేశ్యంతో తమ కళాశాల విద్యార్థులతో పాటు, కళాశాల యాజమాన్యం అధ్యాపకులకు కూడా స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని శారద విద్యాసంస్థల చైర్మన్ డా॥ వై రమేష్‌బాబు తెలిపారు. ఈ సంవత్సరం స్పోర్ట్స్ మీట్లో విద్యా ర్థులతో పాటు, అధ్యాపకులు కూడా ఎంతో ఆసక్తిగా, ఉత్సాహంగా ఆటల పోటీలలో పాల్గొనడం, గెలుపు, ఓటమిలను పొందడం వలన వారి భవిష్యత్తు ప్రణాళికలకు నిచ్చెనలు వేసే ఆలోచనా సామర్థ్యం పెరుగుతుందని, విద్యార్థులకు మానసిక ఆనందాన్ని శారీరక బలాన్ని అంచనా వేసే శక్తిని స్ఫూర్తిని ఇస్తుందని, విద్యార్థులకు ఇలా ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారికి ఆటల పట్ల ఉన్న ఆసక్తిని మరింత పెంపొందించవచ్చని, తమ విద్యా ర్థుల్లో చాలా మంది విద్యార్థులు చదువుతో పాటు జాతీయ, అంతర్జాతీయ ఆటలపోటీలలో పాల్గొని ఉత్తమ స్థానంలో ఉంటూ పలురకాల పతకాలను సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉంటుందని కళాశాల యమ్.డి వై. శారద దేవి తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఉద్దేశించి ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం మాట్లాడుతూ విద్యార్థులతో పాటు తాము కూడా ఎంతో ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, తమకున్న క్రీడాసక్తిని వ్యక్తం చేసుకునే అవకాశం కల్పించిన తమ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞత తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ డా॥ వై రమేష్ బాబు, యమ్.డి వై. శారద దేవికళాశాల జి.ఎం జీవీరావు, ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులను, అధ్యాపకులను వారిని అభినందిస్తూ, వారికి బహుమతులు అందజేశారు.

విద్యుత్ ఘాతుకానికి పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం గ్రామంలో శుక్రవారం విద్యుత్ ఘాతుకానికి గురై చాగంటిపాటి సత్యనారాయణ పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన జరిగిన సమయంలో సత్యనారాయణ భార్యాభర్తలు బయటకు వెళ్లి ఉండటంతో ప్రాణ నష్టం తప్పింది. ఈ ప్రమాదంలో ఇంటితో పాటు ఇంటిలో గల నగదు, పొలానికి సంబంధించిన పత్రాలు, ఇంటి పత్రాలు, బంగారు ఆభరణాలు, కోళ్ళు, వస్త్రాలు, గృహోపకరణాలు వెరసి 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని అంచనా. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు పడమటి సుజాత సంఘటన స్థలాన్ని పరిశీలించి వారికి అవసరమైన సరుకులను అందించారు. అలాగే గుడివాడ రెడ్‌క్రాస్ గ్రామస్తులు వీరికి కావాల్సిన అవసరాలను సమకూర్చారు.

మనిషిని మేల్కొల్పేదే కవిత్వం

- సినీగేయ రచయిత రసరాజు

విశాలాంధ్ర-విజయవాడ: మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వమని సుప్రసిద్ధ సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. శనివారం సాయంత్రం 35వ విజయవాడ పుస్తకం మహోత్సవం చెరుకూరు రామోజీరావు సాహిత్య వేదికపై నవ మల్లెతీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నరసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభ ఘంటా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఆవిష్కర్తగా విచ్చేసిన రసరాజు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ కవి ఒక వాక్యానికి జన్మనివ్వేందేందుకు పునర్జన్మ ఎత్తుతాడన్నారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డాక్టర్ గుమ్మా సాంబశివరావు, నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పదబంధాలను కనిపెట్టాడన్నారు. విరసం బాధ్యులు అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ నరసింహారాజు తన కవిత్వంతో సమాజంలో ఒక అరుణ పతాకం ఎగరేసారన్నారు. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, రిటైర్డ్ తహసిల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు.

తాడంకిలో శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి ఉన్నత పాఠశాల ప్రారంభమై వంద సంవత్సరాల పూర్తియైన నేపథ్యంలో పూర్వ విద్యార్థి వై.ఎస్.ఆర్.చంద్ర క్రీడా జ్యోతి వెలిగించి ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభించారు. శనివారం తాడంకి ఉన్నత పాఠశాలను శతాబ్ది ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పూర్వపు విద్యార్థులకు పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు సాదర ఆహ్వాన స్వాగతం పలికారు. క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీ నిర్వహించి బెలూన్‌లను ఎగురవేశారు. నేటి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మాజీ ఎంపీ యలమంచి శివాజీ, ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రొఫెసర్ కాకర్ల శంకర్రావు, మంత్రులు అధికారులు శాసన సభ్యులు పూర్వ విద్యార్థులు హాజరౌ తారని, ఉదయం శతాబ్ది పైలాన్ ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమవుతాయని ఆహ్వాన కమిటీ తెలిపింది.

కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని కీసర గ్రామం 65వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద హైద్రాబాద్ నుండి విజయవాడ వైపు కొనసాగుతున్న వాహనాల రద్దీ. పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి భారీ సంఖ్యలో సొంత ఊళ్లకు ప్రయాణం కావడంతో టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాల క్యూ కట్టాయి వరస సెలవు రావటంతో పండుగకు ముందు వస్తున్న వాహనదారులు. అదనపు కౌంటర్ ఏర్పాటు చేసిన టోల్ గేట్ సిబ్బంది.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరువూరు: విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

స్థానిక శాసనసభ్యులు కొలకపూడి శ్రీ నివాసరావు కార్యాలయం వద్ద శనివారం ఆవిష్కరిం చారు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక విప్లవాలు, సంక్షోభాలు, విజ్ఞాన శాస్త్ర, పరిశోధనా ఫలితాలు, ప్రమాదాలు, సమ్మెలు, హత్యలు, ఆత్మహత్యలు, శాసనసభ సమావేశాలు, బహిరంగ సభలు, ప్రభు త్వాలు తెచ్చే కొత్త చట్టాలు, ఉన్న చట్టాల మార్పులు, న్యాయస్థానాల తీర్పులు వంటి వార్తలను నిర్భయ ంగా ప్రజలలోకి తీసుకువెళ్లి, ప్రజల పక్షాన నిలిచే శ్రామిక, కర్షక "విశాలాంధ్ర" ప్రజాజాతీయ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాస రావు, ఎన్టీఆర్ జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య ఆవిష్కరించారు. కార్యక్ర మంలో సీపీఐ తిరు వూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వర రావు, సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కేసుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కార్పెంటర్ మీరా, మాదాసు ప్రసాద్, గురుబ్రహ్మం పాల్గొన్నారు.

లయోలా కాలేజీ ఫాదర్స్ వాకర్స్

సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : పూర్వ కాలం నుండి ఎంతో పేరు ప్రఖ్యాతలతో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించట తో క్రమశిక్షణకు మారు పేరుగా ఉన్న ఆంధ్ర లయోలా కళాశాల యాజ మాన్యం రెవరెండ్ ఫాదర్స్ వాకర్స్ మధ్య గతకొంత కాలం నుండి జరుగుతున్న సంఘటనలు వలన తీవ్రమైన ఆవేదన కలుగుతుందని తక్షణం సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని యాజమాన్యా నికి గతంలో ఆ కాలేజీలో హిందీ విభాగం అధ్యక్షులు పనిచేసిన అభిమానంతో విజ్ఞప్తి చేస్తున్నా అని మాజీ రాజ్యసభ సభ్యులు, విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయోలా కాలేజీ వాకర్స్ యాజమాన్యానికి జరుగుతున్న సంఘటనలు తనకు ఆవేదన కలిగిస్తుందన్నారు. ఆ కాలేజీతో తన చాలా దగ్గర అనుబంధం ఉంది. 1980 నుంచి 85 వరకు హిందీ విభాగ అధ్యక్షుడిగా, అధ్యాపకుడిగా పని చేశాను. ఆ కాలంలో తనకు ఎంతో క్రమశిక్షణ నేర్పింది దాంతో తనలో ఉన్న

రచయితను వెలిగితేసింద న్నారు. 1951 దశకంలో మద్రాస్ నుంచి కొంత మంది ఫాదర్లు పావయ్య, బాలయ్య, మత్తయ్య లాంటి అద్భుతమైనటువంటి ఫాదర్స్ మద్రాస్ నుంచి వచ్చి మద్రాస్ లయోలా కంటే కూడా ఈ ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామీణ ప్రజానీకం విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఒక తపనతో వారు ఈ కాలేజీని స్థాపించి ఎంతో మందికి మంచి విద్య అభ్యసం అందించారు. అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ.రామారావు కూడా కళాశాల అభివృద్ధికి నిధులు ఇచ్చి తోడ్పాటు అందించారు. అలాగే ప్రస్తుతం ఒరిస్సా గవర్నర్‌గా ఉన్న కంభంపాటి హరిబాబు ఈ కాలేజీలో చదువుకున్నారు. వాళ్ళ తాత కాలేజీకి నిధులు కేటాయించారన్నారు. తాను రాజ్యసభ సభ్యుడిగా రూ.10 లక్షల ఇచ్చి కళాశాలలో అభివృద్ధి కేటాయించానన్నారు. ఎంతో ప్రతిష్ట ఉన్న కళాశాల విషయంలో యాజమా న్యంగా ఉన్న ప్రస్తుత ఫాదర్స్ వ్యవహరిస్తున్న తీరు బాగాలేదన్నారు. ఎంతో కాలం నుండి కొనసాగుతున్న వాకర్స్ విషయంలో అడ్డంకులు పెడుతూ సమస్య పెద్దది చేస్తున్నారు. ఫాదర్లు తక్షణమే సమస్యను పరిష్కరించాలి. ఇప్పటికే కళాశాల స్థలాన్ని అనేక రకాలుగా ఇతర కట్టడాలకు అప్పగిం చారు. ఫాదర్స్ ఈ వైఖరి విడనాడాలి లేకుంటే కళాశాల అత్యున్నత యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తే మీ స్థానంలో మరొకరు వస్తారు అని సున్నితంగా హెచ్చరించారు. కాలేజీ స్థాపించినప్పుడు అనేక మంది దాతలు విరాళాలు ఇచ్చారన్నారు. క్రైస్తవ మతం అంటే సేవ చేసే మతం అని, దానికి భిన్నంగా ఫాదర్స్ వ్యవహరిస్తున్నారన్నారు. మీరు చేసే విద్యాపరమైన తప్పులు ఇక్కడ ప్రజానీకానికి తెలుసునని, వాకర్స్‌కి అనుకూలంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఉన్నారని, మీరు సమస్యను పరిష్కరించుకోకపోతే కేంద్రం నుండి చర్యలు తప్పవన్నారు. ఈ సమావే శంలో సాహితీవేత్త గోళ్ళ నారాయణరావు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

వేముల హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ: ఆయా కాలాలకు తగ్గట్లుగా సేవా కార్యక్ర మాలు ఎన్నుకొని చేస్తే అవి లబ్ధిదారులకు ఉపయుక్తంగా వుంటాయని, నిరాశ్రయులకు వసతి, ఆహారం, గుడ్డలు అందచేస్తే అవి వారికి స్వాంతన చేకూరుస్తుందని ప్రముఖ సామాజిక ఆధ్యాత్మికవేత్త, న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300పైగా ఉచితంగా దుప్పట్లు పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా గుప్తా పాల్గొని దుప్పట్లు పంపిణీ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి గత 2012 నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మందికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సేవలోఫౌండేషన్ దాతలు, లక్ష్మ రెడ్డి, రామకృష్ణ, మార్కెండేయులు, వీణా మాధురి పాల్గొన్నారు. అడ్వకేట్ గౌతమ్ రెడ్డి, జయహో ఫౌండేషన్ కన్వీనర్, పాల్గొన్నారు.

-సంక్రాంతి వేళ చలువాది మల్లిఖార్జునరావు పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు పుష్కరించుకుని కళాశాల కార్యవర్గ సభ్యులు, లెక్చరర్స్, విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది మల్లిఖార్జనరావు, వేముల హజరత్తయ్య గుప్తా పాల్గొని విద్యార్థులకు , స్టాఫ్‌కి అరిసెలు పంపిణీ చేశారు. గుప్తా మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా వుంటాయి అని, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులులో రావడం అలంకృతంగా, చూడ ముచ్చటగా వుందని, ఇటువంటి సందడి విద్యార్థులలో సృజన శక్తి బహిర్గతం చేస్తాయని, చదువు పట్ల శ్రద్ధాసక్తులు పెంచుతాయన్నారు.

సంగీత, నృత్య ప్రభుత్వ వార్షిక పరీక్షలకు దరఖాస్తులు

విశాలాంధ్ర -విజయవాడ కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ పరిధిలోని ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, పాఠశాలలలో సంగీత, వాయిద్య, నృత్య సర్టిఫికెట్, డిప్లమో వార్షిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఫిబ్రవరి 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె హనుమంతరావు ఆదేశాల మేరకు ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళా శాల ప్రిన్సిపాల్ కె లక్ష్మీనరసమ్మ తెలిపారు. దరఖాస్తు పత్రాన్ని, నియమాలను డబ్బుడబ్బుడబ్బు. తెలుగు యూనివర్సిటీ. ఏసి.ఐఎన్ వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని నిర్ణీత రుసుం డిడి జతపరచిన దరఖాస్తు పత్రాన్ని పరీక్ష రాసే సంబంధిత కళాశాల, పాఠశాలల్లో సమర్పించాలని తెలిపారు. సాధారణ రుసుముతో ఫిబ్రవరి 7వ తేదీ లోపు, ఆలస్యపు రుసుముతో ఫిబ్ర వరి 22వ తేదీ లోపు దరఖాస్తు పత్రాలను పరీక్షలకు హాజరయ్యే సంబంధిత కళాశాలల, పాఠశాల అధికారుల ధ్రువీకరణతో తెలుగు విశ్వవిద్యాలయం కార్యాలయానికి పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు బి ఆర్ టి ఎస్ రోడ్డు సమీపాన దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల కార్యాలయంలో తెలుసుకోవాలని కోరారు.

CHANGE OF NAME

I, PALAPARTHI NATHANEELU, S/O PRAKASA RAO of D.No: 7-188, padatadika, chinagollapalem, kruthivennu mandal, krishna dist, ap-pin:534281 changing my name ALAPARTHI NATHANIEL (old name) to PALAPARTHI NATHANEELU (NEW NAME) Hence forth Iam being called as PALAPARTHI NATHANEELU (New name) for all purposes.

LOANS

విద్యా సంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10 శాతము సాలుసరి చక్ర వడ్డీకి కావలెను. ప్రతినెల వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.

సెల్ : 89859 17897, 94402 80263.

నరేగా పశువుల షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: నరేగా పథకం ద్వారా గ్రామాల్లో నిర్మించిన పశువుల షెడ్లను మండలపరిషత్తు, నరేగా అధికారులు స్థానిక నేతల ఆధ్వర్యంలో శనివారం ప్రారంభిం చారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో రైతులు, పశు పోషకులకు ప్రభుత్వం రాయితీపై షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. మండలంలోని తాతకుంట్ల గ్రామంలో నిర్మించిన షెడ్డును తొలుత గ్రామ ప్రముఖుడు ఎన్.టి.వెంకటేశ్వర రావు ప్రారంభించగా, ఎంపీడీవో చిన్నరాట్నాలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

జిల్లా శాఖ ఇన్‌ఛార్జ్ అధికారి ఫణి ధూర్జటి

విశాలాంధ్ర - బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను శనివారం ఉదయం ప్రజాసమస్యల పరిష్కార వేదిక మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జ్ అధికారి ఫణి ధూర్జటి, ఇతర అధికారులు కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడుగా వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షునిగా పనిచేస్తూ రైతులపై బ్రిటీష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845 లో వడ్డే ఓబన్న నేతృత్వంలో ఉద్యమం కొనసాగిందని, ఆ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. మొదటి నుండి ఆయన పేద రైతులు, గ్రామస్థుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి సీహెచ్. వీరాంజనేయ ప్రసాద్, వడ్డెర సంఘ నాయకులు బత్తుల రామకృష్ణ, వేముల దుర్గారావు, కొంచెపు రాజేష్, శివరాత్రి నాగరాజు, బత్తుల దుర్గారావు, బోసు దుర్గారావు, గుంజ దుర్గారావు, బత్తులవాణి, బత్తుల లక్ష్మీ, బత్తుల అనురాధ, చల్లా జోషి, కుంచెపు రాజు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థపై
జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించాలి

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : వ్యవస్థలో మార్పుల వలన ఉద్యోగులకు వ్యవస్థకు మేలు చేకూర్చే నిర్ణయాలు జరగాలంటే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించడమే సరైన విధానం. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముందు రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులు, అత్యున్నత రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సుదీర్ఘ అను భవం శాశ్వత సభ్యత్వం కలిగిన ఉద్యోగసంఘాలతో చర్చించి వ్యవస్థకు ఉద్యోగులకు మేలు జరిగే సరైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయిన నాటి నుండి ఉద్యోగులు ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించారని, ఇదే క్రమంలో ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో వివక్షకు గురి అయిన సందర్భాలు అనేకం ఉదాహర ణకు సచివాలయ ఉద్యోగులకు ఒక్కరోజు సెలవు కావాలన్నా పదిమంది అధికారుల చుట్టూ కాళ్ళకు చెప్పులరిగేలా తిరుగుతున్న పరిస్థితులు అనేకం.ఐదేళ్ల గడిచినా ఇప్పటికీ ఉద్యోగులు ఆత్మగౌరవ సమస్యతో తల్లడి ల్లిపోతున్నారు. గతంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేని వింత పరిస్థితులు కేవలం సచివాలయ ఉద్యోగులకు మాత్రమే ఉండడం అత్యంతబాధాకరం.కోటి ఆశలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు ఏ పనిచేయాలో తెలియని అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటూ, ఏ రోజు ఏ మార్పు జరుగుతుందో తెలియక సతమతమవుతున్నారు. జాబ్ చార్ట్ ప్రకారం ప్రభుత్వ ఉద్యో గులు విధులు నిర్వర్తిస్తారు కానీ సచివాలయ ఉద్యోగులు మాత్రం అందుకు విరుద్ధంగా రోజు కూలీల మాదిరిగా ఏ పని పడితే ఆపని చేస్తూ క్షేత్రస్థాయి అధికారుల వేధింపులు, అవమానాలు, ఈసడింపులు భరిస్తూ ఆదివారాలు పండుగ సెలవులు సైతం లేకుండా మానసిక ప్రశాంతతలేని విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత చదువులు చదివిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో అర్హత మేరకు అవకాశాలు పదోన్నతులు కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలో సామాజిక మధ్యమాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కథనాలు ఉద్యోగులను మరింత అయోమయానికి, ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎటువంటి నష్టం జరగకుండా సందేహాలను నివృత్తి చేస్తూ, ఉద్యోగులకు మరియు వ్యవస్థకు మేలు చేకూర్చేలా ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావులు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు నష్టం జరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యే సందర్భంలో న్యాయం కోసం ఉద్యోగుల హక్కులు కాపాడడమే ప్రధాన అజెండాగా అలుపెరుగని ప్రయత్నం కొనసాగించడానికి లక్షా ముప్పైవేల మంది ఉద్యోగులకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగుల నియమ, నిబంధనలకు అనుగుణంగా చట్టానికి లోబడి ఐక్యకార్యాచరణ రూపొందిస్తామని స్పష్టంచేశారు.

వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో సంక్రాంతి సంబరాలు

- సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ సమీపం లోని నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (స్వయంప్రతిపత్తి)లో జరిగిన సంక్రాంతి సంబ రాలు, సంస్కృతి సంప్రదాయాలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, వేడుకలకు శోభను, ప్రామాణికతను జోడించడంతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కళాశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని కూడా నిర్వహించింది. విద్యార్థులు రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించబడిన అద్భుతమైన నేపథ్యాన్ని సృష్టించారు. ఈవెంట్ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. విద్యార్థులు అధ్యాపకుల ఉత్సాహకరమేన ప్రమేయం సజీవ వాతావరణాన్ని పెంపొందించాయి. వికాస్ విద్యాసంస్థల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరెడ్ల కీర్తి భోగి మంటలను వెలిగించి పంటల సీజన్‌లో కొత్త ప్రారంభానికి ప్రతీకగా ఉత్సవాలను ప్రారంభించారు. ఈ పండుగ ప్రాంతీయ సంప్రదాయాలు వారసత్వాన్ని పరిరక్షించడం ప్రచారం చేయడంపై దృష్టి సారించడంతో పాటు వివిధ ఆకర్షణల ద్వారా సంక్రాంతి సారాంశాన్ని జీవం పోసింది. విద్యార్థులు రంగురంగుల రంగోలీ డిజైన్లను రూపొందించడం ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. తద్వారా సంప్రదాయ కళారూపాలను గౌరవించారు. గంగిరెద్దులు (అలంకరించిన ఎద్దులు)తో కూడిన సంప్రదాయ ఊరేగింపు ప్రేక్షకులను కట్టిపడేసింది. పండుగ పల్లెటూరి శోభను నొక్కి చెప్పింది. కాలేజ్ మేనేజ్ మెంట్ సాంప్రదాయకమైన కోడి పందాలు ఎద్దుల బండి ప్రదర్శనలను నిర్వహించింది. సంక్రాంతి సంబరాలు యువ్వన తరాలకు వారి మూలాలతో తిరిగి కనెక్ట్ కావడానికి ఒక వేదికగా పనిచేసింది. పంటల పండుగను దాని నిజమైన రూపంలో జరుపుకుంటూ పురాతన సంప్రదాయాలపై ప్రశంసలను పెంపొందించింది. ఈవెంట్ విజయవంతంగా వినోదం, విద్య, సంప్రదాయాలను మిళితం చేసి, పాల్గొనే వారందరికీ శాశ్వతమైన ముద్ర వేసింది. ఆధునిక విద్యలో సాంస్కృతిక వారసత్వం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేసింది. ఈ సందర్భంగా చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చదువుతో పాటు సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. చాలా మంది విద్యార్థులు సాంస్కృతిక పద్ధతులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, చాలా మంది విదేశీయులు తెలుగు పండుగలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో సంక్రాంతి సంబరాలు వేడుకల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని యాజమాన్యం నిర్ణయించగా, పలువురు సంప్రదాయ వేషధారణలతో హాజరుకావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు చైర్మన్ నర్సిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సి పరమేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చట్ట సభల్లో వడ్డెరలకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : కూటమి ప్రభుత్వంలో ఉన్న వడియ రాజులకు చట్ట సభల్లోనూ, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వడియ రాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బేబీరాణి కోరారు. తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు శని వారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఓబన్న చిత్రపటానికి బేబీ రాణి,ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఓబన్న 1846లో వీర మరణం పొందారని తెలిపారు.ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికారి కంగా ప్రకటించడం హర్ష ణీయమన్నారు.సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ సభల్లో వడ్డెర లను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.సంఘం ఉపాధ్యక్షులు వేముల శివ మాట్లాడుతూ తన పాదయాత్రలో వడ్డెర లకు మైనింగ్, క్వారీలలో 25 శాతం ఉన్న రిజర్వేషన్ ను 35 శాతం చేస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. సంఘం మహిళా అధ్యక్షురాలు బత్తుల ఈశ్వరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల శ్రీనివాస రావు, యువజన అధ్యక్షులు కొమెర వీరాంజనేయులు, జాయింట్ సెక్రటరీ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సందడిగా పోలీసుల సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజ శేఖర బాబు నేతృత్వంలో సందడిగా పోలీసుల సంక్రాంతి సంబరాలు జరిపారు. శనివారం బందర్‌రోడ్డులోని ఏఆర్ గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు హాజరైయ్యారు. పోలీస్ గ్రౌండ్‌లో భోగిమంటలు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, ముగ్గుల రంగవల్లులతో పండుగకు కొత్త శోభ తెచ్చారు. పోలీస్ కమిషనర్ సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాలు జరిపారు. పోలీస్ గ్రౌండ్‌ను చూస్తే గ్రామానికి వచ్చినట్లు ఉందన్నారు. సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ భేదాభిప్రాయం లేకుండా బాగుండాలన్నారు. మనతో పాటు అందరూ బాగుండాలని సూక్తితో కల్మషం లేకుండా రాగద్వేషాలతకు అతీతంగా జీవనాన్ని గడపాలని కోరారు. అందరితో గడపడం సంతోషంగా ఉందన్నారు. ఈక్రమంలో ట్రాఫిక్ హెల్మెట్ వాడకం పై నగరంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో ప్రజల్లో హెల్మెట్ పై అవగాహన బాగా పెరిగిందని, చాలా వరకు వాహన దారులు హెల్మెట్ ధరిస్తున్నారని చెప్పారు. బెంజ్‌సర్కిల్ వద్ద డ్రోన్ ఏఐ టూల్‌ను ఉపయోగించి 17 నిముషాలు పాటు పరిశీలించగా మొత్తం 1193 బైక్‌లులు ప్రయాణించగా, వాటిల్లో హెల్మెట్ పెట్టుకొని 1004 మంది ప్రయాణించారని తెలిపారు. యావరేజ్‌గా 84.2 శాతం మంది హెల్మెట్ పై అవగాహన కలిగి హెల్మెట్ ధరించి ప్రయాణించడం జరిగిందన్నారు. కేవలం హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించారని, సంక్రాంతి నుంచి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గించాలనేది తమ లక్ష్యమన్నారు. మీడియా ప్రతినిధులకు హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు గౌతమిషాలి, తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్‌వీడీ.ప్రసాద్, ట్రైనీ ఐపీఎస్ ఎస్.మనీషా, ఏడీసీపీలు ఎవిఎల్ ప్రసన్నకుమార్, ఎం.రాజారావు, కే.కోటేశ్వరరావు, ఏ.ఆర్ ఏసీపీ డి.ప్రసాదరావు, ఏసీపీలు, ట్రాఫిక్ సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

వక్ఫ్ భూమిలో కోడిపందేలు, జూదాలు నిర్వహణ తగదు

- ఎబీసీ మైనారిటీ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.కే.ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ భూమిలో కోడిపందేలు, జూదాలు నిర్వహణ తగదని ఎబీసీ మైనారిటీ స్టేట్ ప్రెసిడెంట్ షేక్.ఆసిఫ్ అన్నారు. కృష్ణాజిల్లా తాడిగడప గ్రామంలో వక్ఫ్‌బోర్డ్ భూముల్లో ఈ దేవుడి భూముల్లో కోడిపందేలు, పేకాట నిర్వహించడం వెంటనే ఆపాలన్నారు. ఇది ఇస్లాంకు విరుద్ధమని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి వక్ఫ్‌బోర్డ్ భూముల్లో కోడి పందేలు నిర్వహణ పై చర్యలు తీసుకోవాలని కోరారు. మైనారిటీ మంత్రి ఫరూక్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ స్పందించి వక్ఫ్‌బోర్డ్ భూముల్లో కోడిపందేల బరులను అడ్డుకోవాలని కోరారు. ముస్లిం మైనారిటీల మనోభావాలు, ఇస్లాం పద్ధతులను కాపాడాలని సూచించారు.

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంత్రి కొల్లు రవీంద్ర శనివారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ 2025 క్యాలెండర్ విడుదల చేశారు. రాష్ట్ర, బ్రాంచ్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వర రావు, కార్యదర్శి కే. రత్నాకర్, కరెడ్ల. అంజని కుమార్, మెడికల్ సూపరిండెంట్ ఆశలత, ఆర్ ఎం ఓ నీరంజన్ కుమార్, బట్రాజ్ రాంబాబు, మీనా కుమారి, ఓంకార్ యాదవ్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న పోరాటం భావితరాలకు స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, ఆయన భావితరాలకు స్ఫూర్తి దాయక మని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులను కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని భారత పౌరులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఇన్ ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జీవో 117 రద్దు నిర్ణయంపై హర్షం

డెమొక్రటిక్ పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని విధ్వంసం చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 117 రద్దుపై అధికారిక ప్రకటన చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ నిర్ణయాన్ని డెమొక్రటిక్ పిఆర్టియు ఏపీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. డాక్టర్ డి.శ్రీను పి.వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జీవో 117 రద్దు నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ రాష్ట్ర మంతా పర్యటించి వివిధ వర్గాల అభిప్రాయం తెలుసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రూపొందిస్తామని, ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5 వరకు, ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతులు ఉంటాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 5 గురు టీచర్లతో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి.విజయరామరాజుని ప్రత్యేకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డెమొక్రటిక్ పీఆర్టీయూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి అనుబంధంగా ఉపాధ్యాయ సేవాదళ్ ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యా ప్రమాణాలు అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ నిర్మాణాత్మకమైన మద్దతు పాఠశాల విద్యాశాఖకు అందజేస్తున్నామని తెలిపారు.

పశుసంపద అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

– రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

పశుసంపద అభివృద్ధికి గోకులం షెడ్లు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం మండలం అరిసేపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో పశుసంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పశుసంపద అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోకులం షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. 6 పశువులు కలిగిన లబ్ధిదారునికి మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి రూ. 2.3 లక్షలు, 4 పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 1.85 లక్షలు, 2 పశువులు షెడ్డు నిర్మాణానికి 1.15 లక్షలు, అదేవిధంగా 50 గొర్రెలు కలిగిన లబ్ధిదారునికి రూ. 2.30 లక్షలు ఎన్ఆర్ఈ జీఎస్ నిధులతో మినీ గోకులం నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 25 మండలాల్లో దాదాపు 1,0081 మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. వీటిలో ప్రస్తుతం 412 షెడ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామని తెలుపుతూ దీనికోసం మొత్తం రూ.97.32 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మచిలీపట్నం మండలంలో ప్రస్తుతం 44 మినీ గోకులాలు మంజూరు కాగా వాటి నిర్మాణానికి రూ. 95 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. గతంలో సంపద సృష్టి కార్యక్రమాలు ఏవీ జరుగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ దిశగా అడుగులు వేస్తోందని, గతంలో లేని విధంగా పశుసంపదను అభివృద్ధి చేయాలని గోకులం షెడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల లబ్ధికోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట కుండా ఎన్ఆర్ఈజీఎస్ నిధులను దారి మళ్ళించి దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దాదాపు రూ 6 వేల కోట్ల నిధులతో 33 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, సంక్రాంతి నాటికి వీటిని పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వివిధ అభి వృద్ధి కార్యక్రమాలు చేపడు తూనే ఉంటుందని, ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలందరూ సంతోషంగా పండుగ చేసుకోవడానికి సిద్ధమవుతున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరులోని వి. వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థినులు ఈ నెల 9, 10 తేదీలలో విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ మహిళ కళాశాలలో నిర్వహింపబడిన విజయ విబ్రన్జ 2024 సాంస్కృతిక, ఆటల పోటీలలో గుడ్లవల్లే రులో బీఫార్మసీ చదువు తున్న విద్యార్థినులు పాల్గొని ప్రతిభను చూపించారు. ఇందులో భాగంగా ఆటల పోటీల్లో నిర్వహింప బడిన చెస్ లో పి. అనూష రెండవ స్థానం, షటిల్ డబుల్-యన్. సాయి శృతి అండ్ బృందం రెండవ స్థానం, కో-కో- ఏం. జయ శ్రీ అండ్ బృందం రెండవ స్థానం, కబడి- ఎం. నాగజ్యోతి అండ్ బృందం రెండోవ స్థానాలు కైవసం చేసుకున్నారు. సాంస్కృతిక పోటీల్లో బాగంగా నిర్వహింపబడిన, పాటలలో వై. ప్రణతి మొదటి స్థానాన్ని, ఎం. నాగ హరిప్రియ రెండవ స్థానాన్ని నిలిచారు. నృత్య ప్రదర్శనలో జె. కాంక్ష రెండవ స్థానంలో నిలిచి మొత్తం చాంపియన్ షిప్ ను కైవసం చేసుకొని 11,500 నగదు బహుమతిని గెలుపొందారు. విజయం సాధించిన విద్యార్థిను లను ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటు ఇచ్చి బహూకరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మణ్ రావు, అధ్యాపకులు డాక్టర్. షేక్. అమీ నాబి, డాక్టర్. పి. రవీష, డాక్టర్. టి. ప్రశాంతి, డాక్టర్. టి. బాలకృష్ణ, బి. సత్య శ్రీ, టి. శ్రావణి, డాక్టర్. ఏ. సాయిధాత్రి, డాక్టర్. వి. రజని, వి. ఎల్. వినోద్ కుమార్లు శుభాకాంక్షలు తెలిపారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద వడ్డే ఓబన్నకు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఇతర అధికారులతో కలిసి శనివారం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగలతో సైన్యాన్ని ఏర్పాటుచేసి ఆసైన్యాన్ని సమర్ధవంతంగా నడిపి పోరాటం నిర్వహించారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫినీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడ ంలో ఆయన ముఖ్య పాత్ర పోషించిన వీరుడని గుర్తు చేశారు. ఆయన జయంతి సందర్భంగా ఇలాంటి మహనీయు లను గుర్తు చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీలో మొవ్వహైస్కూల్‌కు తృతీయ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి : ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో మచిలీ పట్నం హిందూ కాలేజీలో వీరనాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు మూడవ స్థానం సాధించి పదివేల రూపాయల నగదు బహుమతిని పొందారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్య దేవర శ్రీదేవి, శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆ క్రీడాకారులను, కబడ్డీ టీం కెప్టెన్ సాల్మన్ రాజును, వీరికి శిక్షణను ఇచ్చినఫిజికల్ డైరెక్టర్లు మండలి మనోహరి, ఆప్పికట్ల రామారావును అభినందించారు. ఈ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ చైర్మన్, హిందూ కాలేజీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారని ఆమె వివరించారు

బరులు ధ్వంసం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కోడి పందేల బరులపై శనివారం పలుశాఖల అధికారులు దాడులు ప్రారంభించారు. తిరువూరు సీఐ గిరి, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎస్ఐ జి.రామకృష్ణ, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, ఆర్ఐ సుజాత తమ సిబ్బందితో కలసి మండలంలోని తాతకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బరిపై దాడి చేసి, ధ్వంసం చేశారు. చట్టప్రకారం కోడిపందాలపై నిషేధం ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే, కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హోరా హోరీగా చెస్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : (బి ఎన్ కే యు) భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్.ఎల్.వి గ్రూప్ వారు కో-స్పాన్సర్‌గా విజయవాడ లోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రపంచ చదరంగ సమాఖ్య మరియు అఖిల భారత చదరంగ సమాఖ్య మరియు ఏపిఏ సౌజన్యంతో జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు 10 లక్షల నగదు బహుమతితో నిర్వహిస్తున్నటువంటి భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ 2వ ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-2025 పోటీల్లో రెండవ రోజు పోటీలు హోరా హోరీగా సాగాయి. ముఖ్యఅతిథి కొండిశెట్టి రాజేంద్ర గారు ఐకాన్ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ప్రత్యేక అతిథి సుమన్, సెక్రటరీ, ది ఆంధ్రప్రదేశ్ చెస్ అసియేషన్, అడ్వకేట్ షేక్ నజీర్ , టోర్నమెంట్ కన్వీనర్ ఎస్కే కాసిం, గవర్నమెంట్ డైరెక్టర్ భీమారావు, బి ఎన్ కే యు ఫౌండేషన్ కోశాధికారి నరేష్, సెక్రటరీ విత్తనాల కుమార్ , వైస్ ప్రెసిడెంట్ అమ్మిన ఉదయ్ కుమార్ నాయుడు, మొదటి ఎత్తువేసి ఆరవ రెండు పోటీలను ప్రారంభించారు. కిరికిస్తాన్ దేశంలో, ఏషియన్ డిజేబులిటీస్ ఓపెన్ చెస్ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచినటువంటి వెంకటకృష్ణ కార్తిక్ ప్రపంచ డిజబులిటీస్ ఓపెన్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా అతిథులు వెంకటకృష్ణ కార్తీక్ ప్రత్యేకంగా సన్మానించారు. దేశవ్యాప్తంగా 450 మంది క్రీడాకారులు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్లో ఆరు రౌండ్ల పోటీలు ముగిసేసరికి ఇద్దరు క్రీడాకారులు ముందంజలో ఉండగా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన సమర తేజ 6/6 పాయింట్లతో ఆధిక్యంలో ఉన్నాడు.

కాశ్మీర్ జలకన్య ఎక్స్పో-2

విశాలాంధ్ర విజయవాడ వన్‌టౌన్: నగరంలో భవానిపురం లేబర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీర్ జలకన్య ఎక్స్‌పో- 25 విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని లాంఛనంగా ప్రారంభించారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. పిల్లలకు విజ్ఞానాన్ని కల్పించే విధంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన నిర్వాకులకు సూచించారు. సీఎం చంద్రబాబు పశ్చిమ నియోజకవర్గంలో మెగా డ్రోన్ షో, సీప్ లైన్‌ను వంటి కార్యక్రమాలు ప్రారంభించి పశ్చిమ నియోజకవర్గానికి వన్నె తెచ్చారని అన్నారు. అటువంటి పశ్చిమ నియోజకవర్గంలో అత్యద్భుతమైన ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ఎగ్జిబిషన్ కాశ్మీర్ సోయగాలతో పాటు గుహల సౌందర్యాన్ని కళ్ళకు కట్టిన విధంగా అబ్బుర పరుస్తుందని పేర్కొన్నారు.. ఈ ఎగ్జిబిషన్ చిన్న పెద్ద తేడా లేకుండా కనువిందు చేస్తుందని తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు నాగుల్ మీరా మాట్లాడరు... టిడిపి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆహ్లాదాన్ని కలిగించే ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.నిర్వాహకులు రాజా రెడ్డి, కోటి రెడ్డి, షన్ను ఖాన్, అడపా ప్రభాకర్ తదితరులుమాట్లాడుతూ... ఎగ్జిబిషన్ లో కనీవినీ ఎరుగని రీతిలో సరి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసే జలకన్య ఎగ్జిబిషన్ అందరికీ ఆహ్వానం పలుకుతుందన్నారు. జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.నగర వాసులు తప్పక ఎగ్జిబిషన్ ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాఘవ నరేంద్ర, మైలవరపు, రత్నకుమారి, ఉమ్మడి చంటి, విజయ్ కుమార్,మరు పిల్ల రాజేష్, మహాదేవ్ అప్పాజీ,జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవలు, ఈతల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆత్రేయపురం వద్ద ప్రధాన పంట కాలువలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధూర్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రారంభించారు. కాలువ రేవులో ఎమ్మెల్యే సత్యానందరావు పూజలు నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచకంగా గాలిలోకి పావురాలను ఎగురవేశారు. జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు, ప్రేక్షకులతో కోలాహల వాతావరణం నెలకొంది. మొదటి రోజు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులకు పురుషులు, మహిళల విభాగాల్లో ఈత పోటీలు నిర్వహించారు. వయసు ఆధారంగా వివిధ విభాగాల్లో పోటీలు జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పురుషుల, మహిళల విభాగాల్లో పోటీపడ్డారు. ఏడేళ్ల నుంచి 70 ఏళ్ళ వయసు వరకు వివిధ విభాగాల్లో మహిళలు పోటీలో పాల్గొనడం విశేషం. ఈతల పోటీల విజేతలకు ఎమ్మెల్యే సత్యానందరావు అధ్యక్షతన జరిగిన సభలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆత్రేయపురం కెనాల్ జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా కోనసీమ - మంత్రి దుర్గేష్ : ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ పచ్చని పంట చేల అందాలు, గోదావరి నది, పంట కాలువలతో కేరళ తరహా ప్రకృతి అందాలతో కనువిందు చేసే కోనసీమను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం పర్యాటక శాఖ ద్వారా కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి కందుల మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కోనసీమలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోనసీమలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పిచ్చుకలంకలో ఒబెరాయ్ సంస్థ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా వాడపల్లి, అయినవిల్లి, అంతర్వేది తదితర ఆలయాలను కలుపుతూ ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసేందుకు రిసార్ట్స్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామ కృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కెవి సత్యనారాయణరెడ్డి, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు, టీడీపీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు పాల్గొన్నారు.

సౌలభ్యం, వినోదం, షాపింగ్ మరిన్నింటి కోసం ఏకీకృత గమ్యస్థానం వి యాప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : నేటి వేగవంతమైన ప్రపంచంలో సౌకర్యవంతమైన కనెక్టివిటీ, సరసమైన వినోద ఎంపికలను జీవితం కోరుతుంది. వి యొక్క వన్ స్టాప్ షాప్ ప్లాట్‌ఫామ్ అయిన వి యాప్, ఇవన్నీ సాధ్యం చేయడానికి ఇక్కడ ఉంది. ఇది కేవలం ఒక యాప్ కంటే ఎక్కువ. ఇది వి ఖాతాను నిర్వహించడంలో సహాయపడటమే కాకుండా చెల్లింపులు, వినోదం, ఇ-కామర్స్ కోసం ఏకీకృత పరిష్కారంగా నిలుస్తుంది. వి యాప్ కేవలం టెలికాం సేవల గురించి మాత్రమే కాదు.. ఇది మీ జీవితాన్ని సరళీకృతం చేయడం గురించి, ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన పరిష్కారం.

వివేకానంద జయంతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో వివేకానంద జయంతిని శనివారం నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువతకు వివేకానందుడు చేసిన సూచనలు, సన్మార్గంలో పయనించాల్సిన పరిస్థితులను వివరించారు. తొలుత వివేకానంద చిత్రపటా నికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీశ్రీ విద్యాసంస్థల డైరక్టర్లు డా.బి.వి.రాజేశ్వరరెడ్డి, ఎం.పూర్ణ చంద్రారెడ్డి, సిహెచ్.రాజేంద్రప్రసాద్, సామాజిక కార్యకర్త బొట్ల శివసత్య నారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తులు, నూనె సబ్బులు పంపిణీ

విశాలాంధ్ర-పెడన : సంక్రాంతి పండుగ సందర్భంగా పెడన పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది పర్మినెంట్ ఉద్యోగులకు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, ప్రసాద్ శనివారం బట్టలు, నూనె, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నెం. గోపాలరావు పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, 18 వ వార్డు ఇంచార్జ్ కోమట్ల అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిసర్వేపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని వేములమడ గ్రామంలో నిర్వహిస్తున్న ఈ సర్వే పై రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు ర్యాలీ నిర్వహించి సచివాలయం వద్దఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివరామ ప్రసాద్ (ఉయ్యూరు) పైలట్ ప్రాజెక్టు కింద నవ మండలంలో వేములమడ గ్రామంలో భూముల సర్వే కొనసాగుతోందని పొలాలల్లో ఏ సమస్య ఉన్న ఆ సమస్యపై రైతులు ముందుకు వచ్చి మీ గ్రామానికి వచ్చిన అధికారుల దృష్టికిసమస్యలుంటే తీసుకువచ్చి పరిష్కరించుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామం లోని పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో తాసిల్దార్ కే మస్తాన్, మండల సర్వేయర్ ఏ. కిషోర్ బాబు, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పి జగన్ మోహన్ రావు, వీఆర్వో జే రాఘవులు, సచివాలయ సర్వేయర్ జి తేజశ్రీ లతోపాటు పలు సచివాలయ సర్వేయర్లు రైతులు పాల్గొన్నారు.

27వ రోజు ధనుర్మాస మహోత్సవాలు

విశాలాంధ్ర- కూచిపూడి : ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా 27వ రోజు అయిన శనివారం పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలోకూడారై (పాయసాన్నం) ఉత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ముముక్షు జనమహా పీఠాధిపతి ముత్తేవి గౌర కృష్ణ గురూజీ పర్యవేక్షణ లో108 లీటర్ల ఆవుపాలతో తయారు చేసిన పాయసాన్ని నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : విఠంరాజుపల్లి గ్రామంలోని శ్రీ వివేకానంద బీఈడీ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విభాగానికి చెందిన చిన్నారులు వివిధ వేషధారణలతో సందడి చేశారు. ఎద్దుల బండ్ల ప్రదర్శన, జానపద నృత్యాలు, హరిదాసు కీర్తనలతో పాటు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాసంస్థల అధినేత సయ్యద్ రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో సాంప్రదాయకమైన సంక్రాంతి పండుగ సంబరాలను విద్యార్థులు ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సయ్యద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఉంది... వైద్యులు, సిబ్బంది లేరు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : బొల్లాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బందిపడుతున్నారు. మారుమూల ప్రాంతమైన బొల్లాపల్లి మండలంలో ప్రజలు వైద్యం నిమిత్తం, గర్భిణీలు కాన్పులకు బొల్లాపల్లి పీహెచ్‌సీకి వస్తారు. హాస్పిటల్‌లో ఇద్దరు వైద్యులు, సిబ్బంది ఉంటారు. శనివారం మండలంలోని అనేక గ్రామాల నుంచి గర్భిణీలు, సీజనల్ జ్వరాలతో రోగులు ఆసుపత్రికి వచ్చి 9 గంటల నుంచి 12.30 గంటల వరకు వేచి ఉండి వైద్యులు లేక అనేక ఇబ్బందులుపడ్డారు. ఆసుపత్రిలో రక్త పరీక్షల కేంద్రానికి కూడా తాళాలు వేసి ఉన్నాయి. 8 గంటల నుంచి రోగులకు అందుబాటులో ఉండాల్సిన డాక్టర్లు విధులకు రాలేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొల్లాపల్లి ప్రాథమిక వైద్యశాలలో సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని, డాక్టర్లు డ్యూటీకి రాకపోవడం, రోగులను ఇబ్బందిపెట్టడం, ప్రోటోకాల్ కూడా పాటించకుండా జగన్ ఫోటోలు ఉంచడంపై టీడీపీ నాయకులు గోవిందు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెనుమాకలో వైభవంగా వైకుంఠ ఏకాదశి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పెనుమాకలో పడమర విధి రామాలయంలో శుక్రవారం రాత్రి వైకుంఠ ఏకాదశి సందర్భంగా విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామి వారిని పట్టు వస్త్రాలు పూలమాలలతో విశేషంగా అలంకరించి లోక కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పడమర విధి రామాలయం ఆలయ చైర్మన్ మన్నవ అప్పాజీ, ఉయ్యూరు శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

13న బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలు

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వారి దేవాలయంలో శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 3 గంటల నుంచి అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం 9.15 గంటల నుంచి భక్తులకు స్వామివార్ల దర్శన అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ అన్నదాన కార్యక్రమం జరుగుతున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. కనుమ పండుగ శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి జరిగే వివిధ కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

పల్నాడు జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక పల్నాడు జూనియర్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి, చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ శివ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పిండి వంటల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. వేడుకలకు కళాశాల డైరెక్టర్లు మర్రి వెంకటనారాయణ, ఇరువంటి ఆంజనేయ శాస్త్రి, మస్తాన్ వలి, ఉపాధ్యాయులు రాధ, రబ్బానీ, కాశి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం

విశాలాంధ్ర-ఈపూరు : క్రీడల వల్ల మానసిక ప్రశాంతత కలిగి అనుకున్న లక్ష్య సాధనకు ఎంతో దోహదపడతాయని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన ఎంపీఈడీ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని ఎం.రాజేశ్వరి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సాధన డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల క్రికెట్ అంతర కళాశాల పోటీలలో పాల్గొని విజయం సాధించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికై ఈ నెల చివరి వారంలో మైసూర్ విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు విద్యార్థులను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని, క్రీడలు విద్యార్థులు వారి మార్పులేని దినచర్య నుంచి బయటపడటానికి అనుమతిస్తాయని, ఇవి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, బృంద స్ఫూర్తి, కరుణ మొదలైన వ్యక్తిత్వ లక్షణాలను కూడా పెంపొందిస్తాయన్నారు. విద్యార్థిని రాజేశ్వరిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సీహెచ్ అరవింద్, ఎం.దాసు, కె.వంశీలు అభినందించారు.

గ్రామీణ ప్రాంత ప్రగతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-దుర్గి : గ్రామీణ ప్రాంత ప్రగతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మండల పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. శనివారం దుర్గి, అడిగొప్పల, ఆత్మకూరు, ధర్మవరం గ్రామాల్లో ఉపాధి పథకం నిధులతో పల్లె- పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన మినీ గోకులాల షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మండలంలో రూ.2.15 కోట్లతో 28 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద పశు పోషకులకు ప్రోత్సాహం కల్పించేందుకు రూ.55 లక్షలతో 25 గోకులాల షెడ్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. రైతుల ద్వారా పశు సంపదను పెంపొందించే విధంగా రాయితీలతో కూడిన గోకులం పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద పశు పోషకులకు గోకులం షెడ్స్ ప్రయోజనకరంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు మాజీ చైర్మన్ చిరుమామిళ్ళ క్రిష్ణయ్య, టీడీపీ నేత లింగా రమేష్, సర్పంచ్ ఎ.సాలమ్మరాజారావు, జనసేన జిల్లా కార్యదర్శి పులిహరి, జనసేన మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, దుర్గి పట్టణ అధ్యక్షుడు రుద్రాల రవి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కటకం రాంమోహనరావు, టీడీపీ మండల అధ్యక్షుడు జానికిరామయ్య, గరిణె రమేష్, జడ్పీటీసీ యల్లమంద, ఎంపీటీసీ గోపాల్, ఎంపీడీఓ శివప్రసాద్, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఏఈ హనుమంతరావు, ఈవోపీఆర్డి సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి టి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ అక్షర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల కిట్స్ అక్షర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు (జీవిఆర్)ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ కోటయ్య విచ్చేసి అంతరించిపోతున్న మన సంస్కృతి సంప్రదాయాలను యువతకు తెలియచేసేలా అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులను ధరించి కళాశాలలో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా రచ్చ బండ, ఉయ్యాల ఏర్పాటు చేసి విద్యార్థులు రంగవల్లులతో అలంకరించి చిన్నారులకు భోగిపళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగిరెద్దుల ఆట పాటలు హరిదాసుల కీర్తనలతో భోగి మంటలతో సందడి చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలు రంగవల్లుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ఫార్మశీలో 'దీక్షారంబ్-స్టూడెంట్ ఇండక్షన్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హిందూ ఫార్మశీ కళాశాలలో నూతన ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం బీ.ఫార్మశీ/ఫార్మ.డి విద్యార్థులకు యూజీసీ నిబంధనల మేరకు ఆరు రోజులు పాటు 'దీక్షారంబ్-స్టూడెంట్ ఇండక్షన్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వీ నాగభూషణం పేర్కొన్నారు. ఈ మేరకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు దీక్షారంబ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డిపార్ట్‌మెంట్ ఓరియంటేషన్ గురించి వివిధ విభాగాల విభాగాధిపతులు వివరించారు. ఇన్‌టాచ్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ ఫార్మశీ నిపుణులు తమ ప్రొఫెషనల్‌లో పాటించవలసిన కోవిడ్ వ్యాక్సిన్ తయారు చేసి సుమారు 60 దేశాలకు ఎగుమతి చేసిన భారత్ బయోటెక్ సంస్థ, దాని యాజమాన్య సభ్యుల గురించి తెలియజేశారు. అదేవిధంగా నీతిశాస్త్రంలో ప్రాథమిక అంశాలు గురించి..అలాగే గుంటూరు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవిఎస్ విజయలక్ష్మీ కార్యాలయాలలో లైంగిక వేధింపుల నివారణ..సైబర్ క్రైమ్‌ల గురించి పేర్కొన్నారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగ్టన్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్.బాలశేఖర్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి అవకాశాల గురించి తెలియజేశారు. అనంతరం కళాశాల చైర్మన్, సెక్రటరీలు విద్యార్థులకు దీక్షారంబ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.గోవిందరాజన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీక్లీ ఆఫ్‌తో పాటు 35 క్యాజువల్ లీవ్స్ వర్తింపజేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆఫీసు సిబ్బందిని మినహాయించి పారామెడికల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికీ వీక్లీ ఆఫ్‌తో పాటు 35 క్యాజువల్ లీవ్స్ వర్తించేలా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీలకు, ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులకు సర్కులర్ జారీ చేయాలని పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే జీఓ నెంబర్ 2ను సవరించి ఒక నోటిఫికేషన్, జిల్లా సెలక్షన్ కమిటీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ ద్వారా నియమించబడిన పారామెడికల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ (ఎంటీఎస్)మినిమం ఆఫ్ టైం స్కేల్ వర్తింప చేయాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబును కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. స్పందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు పారా మెడికల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ డిమాండ్లను పరిశీలన చేసి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు రమేష్‌బాబు పేర్కొన్నారు.

పరాశక్తిలో జాతీయ భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల : కార్మికులు భద్రతా ప్రమాణాలు పాటించి విధులు నిర్వహించాలని పరాశక్తి సిమెంట్ పరిశ్రమ ఉపాధ్యక్షుడు ఎంఎస్ రాజు కోరారు. శనివారం పరిశ్రమ ఆవరణలో 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. కార్మికులచే ప్రతిజ్ఞ చేయించారు. జీరో ప్రమాదాలు సమోదయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి. జాగ్రత్తగా ఉండండి సురక్షితంగా ఉండండి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పరాశక్తి అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.